నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం మార్చి 24, 2024 www.navatelangana.com

నేడు యూటీఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత , యూటీఎఫ్ వ్యవస్థాపక పూర్వపు ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నేడు జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ భవనంలో ఉపాధ్యాయ ఉద్యమం-నేటి సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ప్రధాన వక్తగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసమై ప్రాథమిక పాఠశాలలో ఎన్ రోల్ మెంట్ పై-వర్క్ షాప్ కూడా నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల నుండి సంఘ ప్రధాన బాధ్యులతో పాటు పాఠశాలల బలోపేతం కోసం నిరంతరం చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ మిత్రులు వర్క్ షాప్ పాల్గొని తగు సూచనలు చేయాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో హోలీని జరుపుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రశాంత వాతావరణంలో హోలీని జరుపుకోవాలని మున్సిపల్ చైర్మెన్ చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో హోలీ పండుగ సందర్భంగా కులవత్తుల వారి గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ హోలీ పండుగను శాంతియుతంగా ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని కోరారు. ఈ నెల 24 వ తేదీ ఆదివారం రోజు సాయంత్రం 7:00 గంటలకు కామ దహనం, తేదీ 25 సోమవారం రోజున హోలీ జరుపుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, జిట్టా బొందయ్య, సిల్వర్ శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్టా చంద్రకాంత్ , రేముడాల మధు, బొబ్బల రామ్ రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, మరియు కుల వృత్తుల నాయకులు పాల్గొన్నారు.



మత్తే ప్రపంచం...

యుక్త వయసులో విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తుంన్నాయి. నల్లగొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలోని కొంత మంది యువత గంజాయి మత్తులో జోగుతున్నారు.

- గంజాయి మత్తులో యువత
- యువకులు, విద్యార్థులే టార్గెట్

నవతెలంగాణ-నల్గొండటౌన్

గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా ఎంచుకొని పట్టణాలలో నిర్మానుష ప్రాంతాలు గ్రామ శివారులో ఉన్నగుట్టలను, అడ్డంగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇటీవల జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో జరిగిన గంజాయి మత్తులో స్నేహితులే కత్తులతో దాడికి పాల్పడడం గంజాయి ఏ మేర విక్రయాలు సాగుతున్నాయో అనడానికి నిదర్శనం. కొందరు యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్ లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు.

మత్తులోనే...

ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

తల్లిదండ్రులదే బాధ్యత...

యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్పీ చందన దీప్తి



గంజాయికి బానిసలు అవుతున్న యువత చెడువ్యసనాలు పట్టకుండా తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువత తమ ఉజ్వల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. గంజాయి రవాణా చేసిన, అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాము. వీటిపై సమాచారం తెలిస్తే నంబర్ 8712670200 కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం. పిల్లలు గంజాయికి బానిసలుగా మారినట్లయితే తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకొస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకువస్తాం. గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు అవగాహన చర్యలు చేపడుతున్నాం.

మృత్యువులోనూ వీడని స్నేహం

- ట్రాక్టర్ బైకును ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు స్నేహితులు మృతి


అఖిల్


కార్తీక్

నవతెలంగాణ-పెద్దవూర

వారిద్దరూ మంచి స్నేహితులు ఇద్దరు ఒకే ఊరు ఒకే కాలేజీలో చదువు తున్నారు. వారిద్దరికీ ఒకే సారి మృత్యువు రూపంలో ట్రాక్టర్ కబలించింది. ఈ హృదయ విదారక సంఘటన నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాయిన వాని కుంట స్టేజీ వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. శనివారం నాగార్జున సాగర్ సీఐ భీసన్న విలేకర్లకు వివరాలు వెల్లడించారు. నాగార్జున సాగర్ హిల్ కాలనీకి చెందిన పల్లవల కార్తీక్ (18), అతని స్నేహితుడు నూకం అఖిల్(18) ఇద్దరు మంచి స్నేహితులు. వీరు నాగార్జున సాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరిద్దరు ఈ నెల 22న శుక్రవారం సాయత్రం సమయంలో నాగార్జున సాగర్ నుంచి పెద్దవూరకు బజాజ్ ప్లాటిన ద్విచక్ర వాహనం పై వస్తున్నారు. రాత్రి 8.30 గంటల సమయంలో మండలంలోని నాయనవాని కుంట స్టేజి వద్దకు రాగానే పెద్దవూర వైపు నుండి నాయనవాని కుంట గ్రామం వైపు వెళ్తున్న ట్రాక్టర్ ను నడుపుతున్న కూన్ రెడ్డి నరేందర్ రెడ్డి ట్రాక్టర్ నిర్లక్ష్యం గా మలుపు తిప్పి,కార్తీక్ ,అఖిల్‌ప్రయాణిస్తున్న బైకు ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అఖిల్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలైన కార్తీక్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని వెల్నెస్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కార్తీక్ తండ్రి ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరబాబు, కేసు నమోదు చేసి సాగర్ ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించినట్టు తెలిపారు.

పోషకాహారం పై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్వాడీల ఆద్వర్యంలో శనివారం పోషణ పక్షం లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ గందం పద్మావతి గర్భిణులు బాలింతలకు చిరుధాన్యాలు, ఆకు కూరలు,అలాగే వివిధ రకాల ఆహార పదార్థాలలో ఉన్న పోషకవిలువలు గురించి అవగాహన కలిపించారు. పిల్లలకు, రక్తహీనత, రాకుండా ప్రతిరోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ప్రతి నెల రక్త పరీక్షలు చేయించాలని అన్నారు. రక్తహీనత రాకుండా పిల్లలకు ఐరన్ సంబంధించిన ఆహారం అందించాలని అన్నారు. ఇందులో బాగంగా సీమంతాలు, అక్షరాభ్యాసాలు ,అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఓ జానకి రాములు, సూపర్వైజర్ నాగమణి ,అంగన్వాడీ టీచర్లు కళావతి ,ఝాన్సీ, పుష్ప ,రమణ , పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పరిశీలించిన కేఆర్ఎంబీ సభ్యులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కేఆర్ఎంబీ బృందం సభ్యులు డాక్టర్ ఆర్ఎస్ సాంఖున ఆధ్వర్యంలో బృంద సభ్యులు రెండవ రోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిశీలించారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం,భద్రత, నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి లాంటి పలు అంశాలను పరిశీలించారు. శనివారం నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని,ఎడమ ,కుడి జల విద్యుత్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చేది ఫ్లడ్ సీజన్ కాబట్టి చేపట్టే పనులకు ఆటంకం కలిగించొద్దని రెండు తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగిందని ఎస్ఎస్పీ అధికారులు తెలిపారు. వీరితో పాటు డ్యామ్ ఎస్. ఈనాగేశ్వరరావు, ఈ.ఈ మల్లికార్జున, ఏ.ఈ కృషయ్య మరియు ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

నడిరోడ్డుపై పదవతరగతి విద్యార్థుల ఫైటింగ్

- సినిమా షూటింగ్ ను తలపించిన వైనం

నవతెలంగాణ- చింతపల్లి



మండల కేంద్రంలో నడిరోడ్డుపై పదవ తరగతి విద్యార్థులు ఫైటింగ్ చేసుకున్నారు. పరీక్షల అనంతరం ఆటోల్లో విద్యార్థిని, విద్యార్థులు గ్రామాలకు వెళ్లే క్రమంలో విద్యార్థుల మధ్య వైరం మొదలైంది. చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద సినిమా షూటింగ్‌ని తలదన్నేలా ఫైటింగ్ చేసుకున్నారు.. త్రిబుల్ రైడింగ్ చేస్తూ వాహనాలపై స్పీడు గా వెళ్తూ వాహనదారులకు ఇబ్బందులకు గురించేస్తున్నారు. విద్యార్థుల క్రమశిక్షణ లోపం.. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపంతో గాడి తప్పుతున్న విద్యార్థులను క్రమశిక్ష లో పెట్టాలని త్రిబుల్ రైడింగ్ చేసే మైనర్ విద్యార్థులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు మేధావులు కోరుతున్నారు.ఇప్పటికైనా మండల కేంద్రంలోని పోలీసులు ఈ విషయంపై అవగాహన సదస్సులు చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయం పైన నవతెలంగాణ విలేకరి స్థానిక ఎస్సైని సమాచారం కోరగా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంకోసారి జరిగినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సీనియర్ విలేకరి వెంకటేశ్ మృతి

నవతెలంగాణ-చింతపల్లి



సీనియర్ ఆంధ్రజ్యోతి విలేకరి వెంకటేశ్ ఆకస్మిక మరణం చాలా బాధాకరమని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు జెల్లా నరసింహ గౌడ్ అన్నారు. శనివారం ఆయన భౌతికకాయాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుంచి ఒకే పత్రిక రంగంలో 40ఏండ్ల నుండి పత్రికా రంగంలో కొనసాగడం అన్ని రంగాల వారికి చేదోడు వాదోడుగా ఉండడం ఆయన మంచితనానికి ఒక నిదర్శనమన్నారు. సంతాపం తెలిపిన వారిలో దేవరకొండ శాసనసభ్యులు నేనవత్ బాలునాయక్ మాజీ ఎంపిటిసి, సర్పంచులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ , బీజేపీమండలాధ్యక్షులు చివర్ల రమేష్ యాదవ్ బొడ్డు మహేష్ గౌడ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కోసం ఆదివారం ఉదయం 7 గంటల నుండి 12గంటల వరకు నార్కట్‌పల్లి సబ్ స్టేషన్‌కు సంబందించిన నార్కట్ పల్లి, మాండ్ర, మాధవ యడవల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ నార్కట్ పల్లి సహాయక ఇంజనీర్ కే.చంద్రశేఖర్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ విషయాన్ని వినియోగదారు లు గుర్తించి సహకరించాలని కోరారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు


నల్లగొండటౌన్


దేవకరొండ


కేతెపల్లి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లంమహేష్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీసీ హాస్టల్ లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం పోరాటంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖ్ దేవ్ పాత్ర చాలా కీలకమన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత లౌకికవాదానికి తూట్లు పొడిచిందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మారకద్రవ్యాలకు అలవాట్లు చేసి చెడు వ్యసనాలకు యువతను బానిస చేస్తున్న పాలక ప్రభుత్వాలపైన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, స్పందన,అంజలి,స్వాతి, కావ్య మాధవి, శీరీష , కల్పన రాధిక భాగ్యలక్ష్మి మానస, పూజ మమత అనూష లావణ్య తదితరులు పాల్గొన్నారు.


శాలిగౌరారం

శాలిగౌరారం : మండలకేంద్రంలో బొల్లారం యాదగిరి స్మారక భవనంలో భగత్ సింగ్ ,రాజగురు ,సుఖదేవ్ 93వ వర్ధంతి నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి లబ్ధిపొందాలని చూస్తున్నదన్నారు. దేశం స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చల కాని మల్లయ్య, నాయకులు సైదుల శీను, డెంకాల లింగయ్య, సిరిపంగి అంజి, గన్నపు రెడ్డి చంద్ర రెడ్డి ,మారోజు శీను, గుండ్ల పల్లి వెంకన్న ,దేవరకొండ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద శక్తులను ఓడిద్దామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన మోడీని ఈ ఎన్నికల్లో ఓడిద్దామని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని పురస్క రించుకుని శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నవీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, AISF మండల కార్యదర్శి కురుపాటి పరమేష్, మండల అధ్యక్షుడు కొండ్రెడ్డి సాయి, ఇరిగి సైదులు, పల్లె రాజు, జక్కలి సాయి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతిని దేవరకొండ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్,తరుణ్,దేవేందర్,అవినాష్, గణేష్, మహేష్, రామాంజనేయులు, అజయ్, సిద్దు,మురళీ తదితరులు పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ ,ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పల్ల పర్వత్ రెడ్డి భవనంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎండి మైనుద్దీన్, తూము బుచ్చిరెడ్డి ,వెంకటయ్య, రామస్వామి, జయరాములు ,జూలూరు వెంకట్రాములు ,మల్లేష్, నూనె వెంకటేశ్వర్లు ,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోశాధికారి ఫంగనూరు లింగయ్య, నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ భాస్కరాచారి, మాజీ జెడ్పిటిసి లు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్ల పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

హాలియా : పట్టణంలోని బస్టాండ్ వద్ద స్వాతంత్ర్య సమర యోధులు, దేశభక్తులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93 వ వర్ధంతి కార్యక్రమాన్ని పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ నాయకులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులు రావు, గౌతమ్ , మండల ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేదరి దేవేందర్, జిల్లా నాయకులు కన్మంతరెడ్డి జైపాల్ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు మొక్క పరుశ్ రామ్ గౌడ్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి నరందాస్ దుర్గా ప్రసాద్, డాక్టర్ కత్తి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : భగత్ సింగ్ ఆశయాలు సాధించేందుకు యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లకపాక రాజు, మండలం కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. కేతపల్లి మండలంలో కేతపల్లి తుంగతుర్తి గ్రామాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ విప్లవ పోరాటం కొత్త ఒరవడిని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జానకి రాములు నాయకులు సభ్యుడు విజయ్ జగదీష్ ప్రసాద్ సైదులు జోజి వెంకన్న రవి మొదలగు వారు పాల్గొన్నారు.

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని జరిపారు ,ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు లకపాక రాజు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఉరి తాళ్లను ముద్దాడినటువంటి భగత్ సింగ్ ,రాజుగురు ,సుఖ్ దేవ్ నేటి యువతరానికి ఆదర్శవంతులన్నారు, దేశ స్వతంత్రం కోసం పోరాడిన భగత్ సింగ్ పుట్టిన పంజాబ్ రాష్ట్రం నుంచి నేడు రైతాంగానికి సరైన ధర చెల్లించాలని ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఈనాడు పంజాబ్ రైతులు చేస్తున్నటువంటి పోరాటానికి ప్రజలందరూ మద్దతుగ ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో కుకుట్ల శోభన్ ఏడాకుల కోటయ్య, మెరుగు మల్ల దాసు,విజయ రెడ్డి బొప్పన నాగేందర్ ,ఇరుగు టాకూర్ పాల్గొన్నారు.

డిండి : మండలకేంద్రంలోని ప్రజాభవన్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి శనివారం నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్‌కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ చెరుకుపల్లి కార్యదర్శి మధునాయక్, హనుమంతు, యూఎస్ఎఫ్ఐ డిండి మండల అధ్యక్షులు యం.డి. మహమూద్, వెంకటేష్, అంజి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ:ఏఐకేఎఫ్ ఏఐఎఫ్‌డీఎస్ ఏఐఫ్‌డీవై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సభ ఏఐఫ్‌డీవై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ అధ్యక్షతన పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఏఐఫ్‌డీవై రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశి, ఏఐఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి భరత్‌లు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులను కార్మిక ఉద్యమాలను అనుచడానికి ప్రజా భద్రత బిల్లును పారిశ్రామిక సంబంధాల బిల్లును తీసుకొచ్చిందన్నారు.దానికి వ్యతిరేకంగా పార్లమెంటులో పొగ బాంబులు వేసి సంచలనం సృష్టించారన్నారు.ఈ కార్యక్రమంలో పవన్, సుజేందర్, హరీష్, వంశీ, సందీప్, నాని, అజయ్, రాఘవ, ప్రసన్న పాల్గొన్నారు.

నరసమ్మ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణానికి చెందిన నెట్టు కమ్యూనికేషన్ నిర్వాహకుడు ఆ విధంగా జనార్దన్ మాతృమూర్తి నరసమ్మ దశదినకర్మ సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

28న ఇంధన పదార్థాలు - అభివృద్ధి తీరుతెన్నుల పై జాతీయ సెమినార్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రం ఆధ్వర్యంలో ఇంధన పదార్థాల అభివృద్ధి తీరుతెన్నులు అనే అంశంపై నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్ కరపత్రాన్ని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి శనివారం విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఇంధన అవసరాల దృష్ట్యా, సహజ ఇంధన వనరుల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. సెమినారిలో పేర్ల నమోదు ఇతర వివరాల కోసం డా.కే సత్తిరెడ్డిని (8500353678). సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి, ఓఎస్‌డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, సెమినార్ కన్వీనర్ డా కె సత్తిరెడ్డి, డా బిక్షమయ్య, డా రమేష్ డా మదిలేటి, డా వెంకటరమణారెడ్డి, డా మాధురి డా రూప, శాంతకుమారి, నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
ఆదివారం | మార్చి 24. 2024 | www.navatelangana.com

జలమే ప్రాణకోటి మనుగడకు మూలధారం

నవతెలంగాణ-నూతనకల్

జలమే ప్రాణకోటి మనగడకు మూలధారమని, సాంఘీక సేవా సంస్థ (ఎసీఎస్ ఏ) ఏరియా కోఆర్డినేటర్ సిస్టర్ స్వర్ణ అన్నారు. శనివారం కేంద్రంలో ప్రపంచ జలదినోత్సవ సందర్భంగా సీఎస్ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి ప్రాధాన్యతపై అవగాహనా సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం విజయమేరి ఉన్నత పాఠశాల విద్యార్థులచే సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రోడ్డుపై నీటిని పొదుపుగా వాడుకుందాం అంటూ నినాదాలచేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విజయమేరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనా, సంస్థ వాలేంటర్ సాబాది రమణ, యాదగిరి, కిరణ్, భవాని నాగరాజు, ముభీనా తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- ఆర్డీఓ శ్రీనివాసులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

వేసవి కాలంలో తాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ వి. శ్రీనివాసులు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం నేరేడుచర్ల పురపాలక సంఘం కార్యాలయంలో ఆయన మంచినీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి నీటి సరఫరాపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భగత్‌సింగ్‌స్ఫూర్తితో మతోన్మాద విధానాలపై ఉద్యమించాలి

- సీపీఐ(ఎం) మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

విప్లవ యువకిశోరం భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై ఉద్యమించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ఎంవీఎన్ భవనంలో జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలవేసి జోహం ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మతం, మూఢనమ్మకాల బంధనాల నుండి ప్రజలు తామంతట తాము విముక్తి కావాలని దేశ ప్రగతికి అంధవిశ్వాసాలు, మతమౌఢ్యం ఓ పెద్దఅడ్డంకిగా తయారయ్యాయన్నారు. నేడు దేశ పరిస్థితిని చూస్తే భగత్‌సింగ్ ఆనాడు చేసిన వ్యాఖ్యల వెనుక ఆవేదన ఎంత సరైందో అర్థమవు తుందన్నారు. దేశానికి పొంచి ఉన్న మతతత్వ ప్రమాదాన్ని, తొంబైయేండ్ల కిందటే భగత్‌సింగ్ గుర్తించగలిగారన్నారు. లౌకిక



కోదాడలో..

భారతదేశాన్ని మత రాజ్యంగా మార్చి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి, మతతత్వం రెచ్చగొట్టి బీజేపీ నిస్సిగ్గుగా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. దేశ సార్వభౌమత్వాన్ని సామ్రాజ్య వాదులకు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అప్పగించే బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడుకు నేందుకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాటస్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు దేవర వెంకటరెడ్డి, చినపంగినర్సయ్య, ధనియాకుల శ్రీకాంత్, నాయకులు చందా చంద్రయ్య, వజ్జె శ్రీనివాస్, సాయికుమార్, స్టాలిన్‌రెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, పిండిగ



సూర్యాపేటలో..

నాగమణి, బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, మామిడిసుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

భగత్‌సింగ్ స్ఫూర్తితో సమస్యలపై ప్రతిఒక్కరూ ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ పిలుపునిచ్చారు. స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడు మాత్రమే కాదని, గొప్ప అధ్యయనశీలి అని కొనియాడారు, 23 ఏండ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని తృణంగా ఇచ్చారన్నారు. ఆయన రచనలను, చరిత్రను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అసమానతలపై తిరుగుబాటు చేసిన భగత్‌సింగ్ స్ఫూర్తితో నేడు సమాజంలో జరుగుతున్న కుల, మత, ప్రాంతీయ భేదాలపై ప్రజల తిరుగుబాటు



ఆత్మకూర్ఎస్‌లో..

చేయాలన్నారు. చరిత్రను వక్రీకరిస్తూ నూతన జాతీయ విద్యా విధానం పేరుతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహనీయుల చరిత్రను పాఠ్యాంశాల్లో తొలగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, తండా రమేష్, మల్లికార్జున్, గోపి, మంజునాథ్, నరేష్, త్రివేణి, భార్గవి, సౌజన్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: స్వాతంత్ర సమరయోధుడు యుక్త వయస్సులో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజు గురు సుఖదేవ్‌ల ఆశయ కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తొట్ల మాల్లూర్ స్మారక భవనంలో ఆ ముగ్గురి అమరవీరుల 93వ వర్ధంతి సందర్భంగా వాళ్ల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కూసు సైదులు, కందాలకృష్ణారెడ్డి, యర్ర ఉప్పల్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బాణాల మధుసూదన్‌రెడ్డి, జటంగి లింగయ్య, మున్న నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో భగత్‌సింగ్ 93 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటానాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అలుగుబెల్లివెంకన్న, నాయకులు నల్గొండ నాగయ్య, కంచర్ల నర్సమ్మ, బండి రవి, పిడమర్తి భరత్, పోతురాజు ప్రతాప్, నాయినివినయ్, బాదే రాములు పాల్గొన్నారు.

మునగాల: మండలంలోని కొక్కిరేణి గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, రైతు సంఘం గ్రామ కార్యదర్శి రావులపెంట వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావులపెంటబ్రహ్మం, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

కోదాడరూరల్: భగత్ సింగ్ ఆశయాలు నేటి యువత సాధించాలి అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి



నూతనకల్‌లో...

దొడ్డ వెంకటయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒక్కవంతుల నరసింహారావు అన్నారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.ముత్యాలు, ఉదయగిరి, బొల్లు ప్రసాద్, షేక్‌నాగుల్ మీరా, జి.మరియన్న, నర్సిరెడ్డి, బానోతు నాగేశ్వరరావు, తమ్మినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని శ్రామిక భవన్‌లో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రారావు, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ధరావత్ రవి, నాయకులు సింహాద్రి, ఉదయం శ్రీను, సంతోష్, మోహన్, వెంకన్న, సైదులు, మహేష్ పాల్గొన్నారు.



దేశంలో అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్న కేంద్రం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీని మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని, మోడీ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలవేళ దేశంలో ప్రతిపక్ష పార్టీలపై జరుగుతున్న దాడులను, అరెస్టులను నిరసిస్తూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రతిపక్ష పార్టీల నాయకులపై బీజేపీ ఈడీ, సీబీఐల పేరుతో దాడులు కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశవైఖరికి వ్యతిరేకంగా ఏర్పడ్డ ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేయడం కోసం ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా పాలన కొనసాగిస్తున్న మోడీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, జె. నర్సింహారావు, దేవరం వెంకటరెడ్డి, చినపంగి నర్సయ్య, ధనియాకుల శ్రీకాంత్, నాయకులు చందా చంద్రయ్య, వజ్జె శ్రీనివాస్, సాయికుమార్, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, పిండిగనాగమణి, బచ్చలకూరిస్వరాజ్యం, వీరబోయినవెంకన్న, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

నవతెలంగాణ-మఠంపల్లి

బీజేపీ నాయకులు చరిత్రను వక్రీకరిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్ అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రజాకార్ సినిమాలో వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన వాస్తవికతను పూర్తిగా వక్రీకరించి ప్రస్తుత సమాజానికి తప్పుడు సమాచారాన్ని అవాస్తవాలను జోడించి పోరాట యోధులను, అన్ని కులాల అమరులను కించపరిచే విధంగా మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించారన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగా ఇచ్చిన పోరాట స్వభావాన్ని పూర్తిగా వక్రీకరించారని పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రచారానికి వాడుకోవడానికేనన్నారు. వెంటనే సినిమాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



పరీక్షాకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పరీక్షాకేంద్రాలకు సెల్‌ఫోన్ అనుమతి లేదని, ప్రతి ఒక్కర్ని తనిఖీ చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాలకు 67 మంది ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన వసతుల గురించి చీఫ్ సూపరింటెండెంట్ డీఎస్ వెంకటయ్యను అడిగగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్‌స్టేషన్‌లు 145, 146, 147 పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పన, తాగునీరు, విద్యుత్, టాయిలెట్ అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు. భద్రతాపరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ వెంకన్న, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



రెండు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మద్దిరాల



అక్రమంగా నిల్వ ఉంచిన రెండుక్వింటాళ్లరేషన్ బియ్యాన్ని పోలీసులు శని వారం పట్టుకున్నారు. ఎస్సై మధు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండల ంలోని గోరంట్ల గ్రామానికి చెందిన ఆమంచి మహేష్ తండ్రి సత్తయ్య వృత్తి వ్యాపారం. తన ఇంటిలో అక్రమంగా రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ చేశాడన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మహేష్‌పై కేసు నమోదు చేశారు.

మంచినీటి ఎద్దడిని నివారించాలి

నవతెలంగాణ-మునగాల

వేసవిలో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మంచినీటి ఎద్దడిని నివారించాలని ఎంపీపీ ఎలకాబిందునరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లోమంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. తాగునీటి విషయంలో ముందు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటి పోయాయన్నారు. గ్రామాల్లో చేతి పంపులకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అంతకుముందు వివిధశాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ పి.ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బాణోత్ అనిల్ కుమార్, ట్రాన్స్‌కో ఏఈ వికాస్, మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-మద్దిరాల

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై మధు నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం చింతలగడ్డతండాకు చెందిన ఆంగోతు రవీందర్ తన స్వంత ట్రాక్టర్‌తో మామిండ్ల మడవ దగ్గరలో ఉన్న పాలేరు వాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకున్నారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సాగర్ ఆయకట్టుపరిధిలో రబీలో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని శనివారం ఆర్డీవో కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో బోర్లు, బావులు చెరువులు వివిధ నీటి వసతులతో లక్ష ఎకరాలు వరి పంట సాగు చేశారన్నారు. ఒకవైపు వర్షాలు లేకపోవడం మరోవైపు సాగర్ నీటి విడుదల లేకపోవడం వల్ల ఆయకట్టు పరిధిలో సాగుచేసిన పంట పొలాలు ఎండిపోతు న్నాయన్నారు. ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు, అంబటి వెంకటయ్య, మాశెట్టి అంజయ్య, సాంబయ్య, రైతులు దుద్యా లఘుపతి, గండు నగేష్, వెంకటి, కోడిసైదులు, వెంకటేశ్వర్లు, కామర్ల శ్రీను, లక్ష్మయ్య, ముత్తయ్య, సైదులు, రమేష్ పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తుంగతుర్తి



త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికు లంతా ఒక్కటై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతన సవరణ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాక ముందు, మేకిన్ ఇండియా, భేటీ బచ్చావో, నల్లడబ్బు వెలికి తీసి ప్రతీ పేదల ఖాతాలో 15లక్షల రూపాయలు జమ చేస్తాననీ, వీదేశి వస్తువుల బహిష్కరణ, అవినీతి అంతం చేస్తాననీ బూటకపు వాగ్దానం చేసి అధికారములోకి వచ్చిన మోడీ సర్కార్ అట్టి వాగ్దానాలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రజల మధ్యన మత ప్రాతిపదికన చీల్చి మత ఘర్షణలను పెంచేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా అధికారములోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వసం చేసి పురాతన మనుధర్మ చట్టాలను తెచ్చేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాకా 20 కోట్ల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 20కోట్ల మంది సంఘటిత హమాలీ వర్కర్స్ మోడీ వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయారని విమర్శించారు. దేశంలో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏప్రిల్ మొదటి వారంలో హమాలీ సంక్షేమ బోర్డు సాధన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. దీనికోసం 23మండలాలు, ఐదు మున్సిపల్ పట్టణాలు సంక్షేమ బోర్డు సాధన జాత తిరుగుతూ 50వేల మంది హమాలీ లను ప్రత్యక్షంగా కలవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, వజ్జె సైదయ్య, అవిలయ్య, బాబు, సింగిల్‌రావు, యాదగిరి, వెంకటేశ్వర్లు, వెంకన్న, జానకిరాములు పాల్గొన్నారు.

అన్ని జిల్లాకేంద్రాలలో ప్రెస్‌క్లబ్ భవనాలు నిర్మించాలి

- టీఎస్‌జేఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్‌క్లబ్ భవనాలు నిర్మించాలి, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వేతనాలు లేకుండా 24 గంటలు ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ హెల్త్‌కార్డులు, పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు. ఇంతే కాకుండా ప్రతి జర్నలిస్టుకు ప్రతిరోజు లీటర్ పెట్రోల్ ఉచితంగా ఇవ్వాలని, ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ప్రతి జర్నలిస్టు ఇంటికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాత మార్కెట్ యార్డులో గల మిర్చియార్డులో 500 గజాల స్థలం కేటాయించి అన్ని రకాల సౌకర్యాలతో జర్నలిస్టు భవనాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం టీయూడబ్ల్యూ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లాకేంద్రంలో ఖమ్మం రోడ్డులో నిర్వహిస్తున్న కార్యక్రమానికి మద్దతుప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దుర్గంబాలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలకల చిరంజీవి, సూర్యాపేట నియోజకవర్గం పట్టణ కమిటీ సభ్యులు తప్పె అనిల్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





టెన్త్ పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేసిన ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్‌మీనా

నవతెలంగాణ-చివ్వెంల

పదవ తరగతి పరీక్షాకేంద్రాలను ట్రైనింగ్ ఐపీఎస్ రాజేష్‌మీనా శనివారం తనిఖీ నిర్వహించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం నాలుగవ రోజు మ్యాథ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంతో పాటు, తిరుమలగిరి (జీ)లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు కొనసాగనుండగా గంట ముందుగానే విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకున్నారు. చివ్వెంల జెడ్పీహెచ్ఎస్‌లో 198 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి (జీ)లో 114 మంది విద్యార్థులకుగాను 111 మంది పరీక్ష రాశారు. ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. మొత్తం 312మంది విద్యార్థులకు గాను 309మంది విద్యార్థులు పరీక్ష రాశారని ఎంఈఓ గోపాల్‌రావు తెలిపారు. పరీక్షాకేంద్రాలను డీఈఓ అశోక్, ఆర్డీఓ వేణుమాధవ్, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సంతోష్ కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్సై వెంకట్‌రెడ్డి సందర్శించారు.



కేరింతల మధ్య హోలీ సంబురాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

హోలీ అంటే రంగుల పండుగ అని, చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుందని డీఆర్ఆర్ఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ వర్దెల్లి శ్రీకాంత్ అన్నారు. శనివారం పాఠశాలలో ముందస్తుగా హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఈ మేరకు ప్రతిఏడాది ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజునహోలీ పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు రంగులు చల్లుకుంటూ వాటర్‌గన్లతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వగలగాని స్వాతి, రేణుక, శోభ, షాహిన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



'నవతెలంగాణ' వార్తకు స్పందన

పెద్దమసీద్‌ను సందర్శించిన ఆర్‌అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

నిలిచి పోయిన నిర్మాణాలు-పెద్ద మసీద్ నిర్మాణం నిలిపివేత అంటూ ఇటీవలే నవతెలంగాణ దిన పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రభాకర్ సిబ్బందితో కలిసి శనివారం స్థానిక పెద్దమసీద్‌ను సందర్శించారు. నిలిచిపోయిన పనులను ఆయన పరిశీలించారు. ఎస్‌డీఎఫ్ కింద పెద్ద మసీద్ నిర్మాణానికి 2022లో రూ.50 లక్షలు మంజూరైన నిధులతో పనులను ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈఈ పేర్కొన్నారు. మసీద్ చుట్టూ నిర్మాణంతో పాటు ఎంట్రన్స్‌లో ముఖద్వారాలు, కిటికీలు, ఎలక్ట్రానిక్ వర్క్స్, పీఓపీ, టైల్స్, బాత్ రూమ్ తదితర నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. ఈ మేరకు మసీద్‌లో మిగిలిన పనుల నిర్మాణం కోసం మేజర్మెంట్ వేయాలని ఈఈ సిబ్బందితో పేర్కొన్నారు. ఆరేండ్లుగా మసీద్ నిర్మాణం నత్తనడకన సాగుతుందని, నమాజ్ సమయంలో తాము పలు ఇబ్బందులు పడుతున్నామని ఈ సందర్భంగా నమాజీలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చుట్టూ గోడల నిర్మాణం లేక పోవడంతో కోతులు, కొండముచ్చులు, కుక్కలు, పిల్లులు మసీద్ లోపలికి వచ్చి నమాజీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, వెంటనే మసీద్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. స్పందించిన ఈఈ యుద్ధప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
ఆదివారం | మార్చి 24, 2024 | www.navatelangana.com

చిన్నారెడ్డిని కలిసిన ఉపేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,జిల్లెల్ల చిన్నారెడ్డి ని హైదరాబాదులో, రాష్ట్ర సెక్రటేరియట్ అంబేద్కర్ భవనంలో శనివారం, రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి, ఆలేరు నియోజవర్గం కాంగ్రెస్ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. షాలువతో ఘనంగా సన్మానించారు. పూల బోకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

హమాలీ, దడువాయి, చాటావాలాలకు కూలి రేట్ల పెంపు



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో జిల్లాలోని 5 వ్యవసాయ మార్కెట్లకు సంబంధించిన హమాలీలు, దడువాయిలు, చాటావాలాలకు కూలీ రేట్లను పెంచారు. హమాలీలకు సంబంధించి రూ. 9నుండి 14 రూపాయల 6 పైసలకు పెంచారు. దడువాయిలకు సంబంధించి రూ.3 .60 పైసల నుండి 5 రూపాయల 20 పైసల వరకు పెంచారు. చాటా వాలాలకు 2 రూపాయల 30 పైసల నుండి రూ.3 .71 పైసల వరకు పెంచారు. కమిటీ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా స రఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీల సెక్రటరీలు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ను గెలిపించండి

- భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ పిలుపు



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం)ను గెలిపించి మతోన్మాద బీజేపీని ఓడించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి, జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపు నిచ్చారు. శనివారం సుందరయ్య భవన్, భువనగిరిలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ సంపదను మొత్తం అధాని, అంభాని లాంటి కార్పొరేట్ శక్తులకు, దోపిడీ దారులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రయివేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారన్నారు. ప్రజలపై అనేక భారాలను మోపుతూ ధరలు పెంచి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో మతఘర్షనలు సృష్టిస్తూ, విభజన రాజకీయాలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని, ప్రజలకు హక్కులను దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి. జహంగీర్‌కి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరినారు. జహంగీర్ 35 ఏండ్లుగా ఎర్రజెండా చేతబట్టి కార్మికుల కర్షకుల వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం, తాగు, సాగునీటి సమస్యల పరిష్కారం కోసం పనిచేశారన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్రాభివృద్ధికి కోసం అనేక పోరాటాలతో పాటు పాదయాత్రలు కూడా చేసి ప్రజల పక్షాన నిలిచిన గొప్ప చరిత్ర కలిగిన నాయకుడని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్నదని ఈ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే, ప్రజల బాధలు పోవాలంటే ప్రజల పక్షాన నిలబడే ప్రజా నాయకుడు జహంగీర్ గారి సుత్తి కొడవలి సుక్క గుర్తుపైన పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, ఎల్లంల వెంకటేష్, మోటే ఎల్లయ్య, వివిధ గ్రామాలకు సంబంధించిన శాఖ కార్యదర్శులు నరాల చంద్రయ్య, కూకుట్ల కృష్ణ, బోడ ఆంజనేయులు, కళ్లెం లక్ష్మీనరసయ్యతోపాటు యండి జహంగీర్, కడారి కృష్ణ , మద్యపురం బాల్ నర్సింహ్మ, మచ్చ భాస్కర్, ఉడుత విష్ణు, కే. వెంకటేష్, దయ్యాల మల్లేష్, మాణిక్యం, దానయ్య, అంజయ్య, గోపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకుడు మైసగౌడ్ వర్ధంతి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజా గాయకుడు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షునిగా సీపీఐ ఎంఎల్ పార్టీలో తుది శ్వాస వరకు పనిచేసిన పట్టణానికి చెందిన మొరిగాడి మైసగౌడ్ 12వ వర్ధంతి ఆదివారం వైఎస్ఎన్ గార్డెన్లో ఉదయం11 గంటలకు జరగనుందని రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు బొమ్మకంటి సిద్ధి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు పరిసర ప్రాంతంలో బీడీ కార్మికుల హక్కుల కోసం, దశాబ్ద కాలం పాటుపోరాటం చేసి కార్మికులకు గుర్తింపు కార్డుతో పాటు ఈఎస్ఐ హాస్పిటల్ పిఎఫ్ సౌకర్యం బీడీ కార్మికుల పిల్లల స్కాలర్షిప్ లు రావడానికి మైసయ్య గౌడ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆలేరు ప్రాంతానికి గంధ మల్ల చెరువుని రిజర్వాయర్ గా మార్చి దేవాదుల నీటిని ఈ ఈప్రాంతానికి తీసుకు రావడంతోనే ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని 2000 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎమ్మెల్యేలతో ఆలేరు మార్కెట్ యార్డ్ లో భారీ సదస్సు నిర్వహించారని పేర్కొన్నారు. ఆలేరులోని తన ఇంటిని పార్టీ కార్యాలయం మార్చి సీపీఐ ఎంఎల్ పార్టీ ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తిగా మైస గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. నేడు జరగనున్న వర్ధంతి సభకు ఆ పార్టీ నాయకులు, మల్లెపల్లి ప్రభాకర్,కేంద్ర కమిటీ సభ్యులు, షేక్ షవలి, ఐఎఫ్‌టీయూ శ్రామిక స్పందన రాష్ట్ర కార్యదర్శి నగరకంటి చిట్టిబాబు, కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య హాజరుకానున్నట్టు తెలిపారు.

మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలి

- డీవైఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి గడ్డం వెంకట్

నవతెలంగాణ-చౌటుప్పల్

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్పూర్తితో యువత మతోన్మాదంపై పోరాటాలకు సిద్దం కావాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి గడ్డం వెంకట్ కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో చౌటుప్పల్ డీవైఎఫ్ఐ పట్టణకమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అతి చిన్న వయసులోనే ఉరికంభాన్ని సైతం



చౌటుప్పల్..

చిరునవ్వుతో ముద్దాడిన వీరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరించి వీరయోధుల చరిత్రలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు దేప రాజు, ఎమ్.డి.ఖయ్యుమ్ పాషా, సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, డీవైఎఫ్ఐ, సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ నాయకులు ఎమ్‌డి ఖాసీమ్,



యాదగిరిగుట్ట

యానాల రాజశేఖర్‌రెడ్డి, మొగుదాల గణేశ్, తడక మోహన్, ఉప్పగుల రమేశ్, ఆకుల ధర్మయ్య, సాతిరి మనోజ్‌కుమార్, దాసరి ప్రకాశ్, పల్లె శివకుమార్, కిరణ్‌నాయక్, మహేశ్, ఫర్హాన్, మధు, ఆజామ్ పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపిని ఓడించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు యువతను కోరారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనం



చౌటుప్పల్..

రాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా అరమత్వం పొందడమనేది చాలా గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, సాతిరి మనోజ్, మహేశ్, దోనూరి శ్రావణ్‌రెడ్డి, దంతూరి ధనుంజయ్, అజేందర్, రాజు పాల్గొన్నారు.

భువనగిరి: స్వాతంత్ర్య పోరాట యోధులైన భగత్‌సింగ్, రాజుగురు, సుఖ్‌దేవ్‌లకు భారతరత్న ప్రకటించి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని స్టాన్ఫర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో రాజ్ గురు సుఖదేవ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ బ్రిటిష్ ప్రభుత్వం ఆధిపత్యం,దోపిడీ,పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధులు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశంలోయువకులను, ప్రజలను స్వతంత్ర ఉద్యమంలో భాగస్వాములు చేశారన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ భారత రత్న అవార్డు ప్రకటించి గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి నేహల్, శివాని భవ్య, కళాశాల ప్రిన్సిపాల్ అలీ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వాడికి ఎదురు నిలిచి కొట్లాడి, తమ ప్రాణాలనే అర్పించిన గొప్ప వీర కిశోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులు ఇచ్చిన పోరాటస్ఫూర్తితో నేటి సమాజంలోని అసమానతలు, అణచివేతకి వ్యతిరేకంగా పోరాడాలని అంబేద్కర్, భగత్ సింగ్ పోరాట కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు సుంచు దేవయ్య, బేజాడి కుమార్, కొండం అశోక్ రెడ్డి, కొల్లూరి రాజయ్య , సుంచు బాలయ్యలు పిలుపునిచ్చారు. శనివారం, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సభ మండలం కాచారం, భగత్ సింగ్ విగ్రహం వద్ద అంబేద్కర్, భగత్ సింగ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి, సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంచు మల్లయ్య, బర్మ బాబు, ఒంటేరు పెంటారెడ్డి, పోరెడ్డి సిద్దులు, డాక్టర్ నవీన్ కుమార్, ఇప్ప శ్రీనివాస్, ఒగ్గు రాజు, ఇప్ప సుభాష్, సుంచు రాములు, పారెల్లి మల్లయ్య, సుంచు ఆంజనేయులు, మానుపాటి లక్ష్మణ్, గ్యార నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతి నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అధ్యక్ష,కార్యదర్శి వస్తూపుల అభిలాష్, పేరబోయిన మహేంధర్ ,సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయుసి జిల్లా



ఆలేరుటౌన్.

నాయకుడు దాసరి లక్ష్మయ్యా, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు కోట శంకర్,విద్యార్థి యువజన నాయకులు మహేష్,లోకేష్,ప్రకాష్,వ్పూర్ణ సాయి,నవీన్,చందు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:మోడీ నిజమైన దేశభక్తుడైతే భగత్‌సింగ్‌కి భారతరత్న ఎందుకు ప్రకటించలేదని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ అన్నారు. పట్టణంలో శనివారం పట్టణ కార్యదర్శ పట్టణ కమిటీ అధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నటారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వడ్డేమాన్ విప్లవ్ కుమార్,మాదాని నవీన్ కుమార్, సురేష్,, రమేష్, మహేష్,అనమ్మ ,సౌజన్య, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలు పోయి నిజమైన స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి,యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్)జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు రాచకొండ ఉదయ్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సందీప్, ప్రసాద్, సురేష్, షరీఫ్, తిరుపతి, నవీన్, అబ్దుల్, సల్మాన్, భరత్, ఎలెందర్ ,కిషోర్, అజయ్, కిరణ్, మణికంఠ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పట్టణకేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే. అడవయ్య, ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, నేరేడు స్వామి, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ఇక్కిరి శ్రీను, ఇ. బీరయ్య ,వంజాల మురళి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, మామిడాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : దేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన విప్లవ వీరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుగ్ దేవులు భారత విప్లవ వేగుచుక్కలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ అన్నారు. 93వ వర్ధంతి సభ గుట్ట సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు,సుఖ్ దేవ్,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్,మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు ఏఐవైఎఫ్ నాయకులు కంబాల వెంకటేష్ తోటకూర శేఖర్ పాకలపాటి రాజు,



భువనగిరి

తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం పోచంపల్లి సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికొయ్యలను ముద్దడి ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజుగురు సుఖదేవులను ఆదర్శంగా తీసుకొని ఈ దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతం విధానాలను వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రారెడ్డి విష్ణు మధు జగన్ సాయి అలి పరమేష్ శివకుమార్ యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూర్ : ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం ర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక కేఆర్ భవనంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి మొగుళ్ల శేఖర్ రెడ్డి , మండల కార్యదర్శి నారమళ్ల ప్రదీప్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ చిప్పలపల్లి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాసికంటి లక్ష్మీ నరసయ్య సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుసిపాక నరసింహ గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య గొలుసుల యాదగిరి పోచం కన్నయ్య ఎండి పాషా పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల రాయితీ నిలుపుదల

నవతెలంగాణ-భువనగిరి

టి-ప్రైడ్ పథకం క్రింద ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు (కార్లుట్యాక్సీస్) వాహనాల రాయితీ మంజూరు ఏప్రి ల్1నుండి నిలుపుదల చేసిన ట్లు జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రద్దు చేయబడిన ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు ఇకపై ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఈ నెల 31 లోపల కార్లు ,టాక్సీస్ కొనుగోలు చేసిన

ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భువనగిరి



పట్టణంలోని 19 వ వార్డు శివానగర్ చెందిన రంగపురం బిక్షపతి (అబ్జి) శనివారం మృతిచెందాడు. ఆ వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ దహన సంస్కారాల కోసం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాకూరి ప్రకాష్ గౌరీ నరేష్, తాడూరి అంజయ్య, తాడూరి బాలరాజ్ ప్రజలు పాల్గొన్నారు.

తాడురి చంద్రయ్య మృతి

నవతెలంగాణ-భువనగిరి



చైతన్య విద్యాలయం అధినేత హైస్కూల్ తాడురు చంద్రయ్య శనివారం మృతి చెందారు. భౌతిక కాయాన్ని ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడురు శ్రీనివాస్ సందర్శించి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పాఠశాల ఏర్పాటుచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన వ్యక్తి అని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో కుమ్మరి సంఘం పట్టణ నాయకులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని బోగారం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన జెల్ల అండాలు అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దేపురి ఐలయ్య ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోగు సత్తయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు గంపల రామచంద్రారెడ్డి, రాపోలు బలరాం, కూనూరు రాజు, కడారి దేవుడు, రచ్చ ఆనంద్, జెల్ల యాదగిరి, జెల్ల శ్రీనివాస్, కందగట్ల రాహుల్, జెల్ల రఘురాములు, కోడి పాండునాథ్, బోడ్డుపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వేములకొండ గ్రామ మూసి పరివాహక ప్రాంతం నుండి శుక్రవారం రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న గడ్డపాటి సురేష్ కు చెందిన లారీని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని అరూర్ గ్రామంలో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 93 వర్ధంతి సందర్భంగా అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం నుండి నిర్వహిస్తున్న క్రికెట్ మండల స్థాయి టోర్నమెంట్ పోటీలను వలిగొండ తహసిల్దార్ పి. శ్రీనివాస రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, శరీర ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవులు అతి చిన్న వయసులో తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారని అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్, వారి ఆశయాలను కోసం ఎంతోగానో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఆర్గనైజర్ మేడి దేవేందర్, సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,సిపిఐ మండల నాయకులు బుర్ర మల్లేశం, కొడిత్యాల కర్ణాకర్,కనకాచారి, క్రీడాకారులు రవ్వ శివ,జోల మల్లేష్, ఆలకుంట్ల శ్రవణ్, చిలకమర్రి బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మామిడాల నరసింహులు, గడ్డం అంజిరెడ్డి, అమృతం నాగులు, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో శనివారం ఆయన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి సాధారణంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని సీఎంకు లేఖ

- బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-రాజపేట

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ ఫీజులను ఒక్కొక్క పేపర్‌కు రూ.200 నుండి రూ.1000 పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ శుక్రవారం టెట్ విడుదల చేసిన సమగ్ర నోటిఫికేషన్‌లో పేర్కొన్న నేపథ్యంలో టెట్ పరీక్ష ఫీజులను తగ్గించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి గారికి, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన గారికి మెయిల్ ద్వారా లేఖలు పంపారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని ఇప్పుడు ఉపాధ్యాయ అర్హత పరీక్షకు పోటీపడే అభ్యర్థులకు ఫీజులు పెంచడం ద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులకు భారమవుతుందని నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా టెట్ పరీక్ష ఫీజులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



ఎండిపోయిన పంటల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి

మండలంలోని హన్మాపురం గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్వర్యంలో శనివారం ఎండిపోయిన పంటచేలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు జరిగి ఉంటే ఇలా నష్టపోయినప్పుడు రైతులకు ఆసరాగా నిలిచేదన్నారు. పంట నష్ట పోయిన రైతు లను రాష్ట్ర ప్రభుత్వం అదుకొని నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేశ్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేనం శివ కుమార్, కిసాన్ మోర్చజిల్లా అధ్యక్షులు పకిర్ రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు జెనాపెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం, ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన నిర్వహి ంచారు. ఆయన మాట్లా డుతూ ఎండాకాలం గ్రామా లలో ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూసుకో వాలని అధికారులకు సూచించారు. వరి కోతలు దగ్గర పడుతున్న సమయంలో వడ్లు కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో లోవోల్టేజ్ సమస్య రాకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.పదో తరగతి పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకొని, మండలంను రాష్ట్రస్థాయిలో పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ఉత్తీర్ణత శాతం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తోటకూరి అనురాధ బీరయ్య, ఎంపీడీవో కోట నవీన్ కుమార్, ఎంపిటిసిలు ఎడ్ల సుగుణమ్మ రామిరెడ్డి, కోక్కలకొండ అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి



డబుల్‌బెడ్ రూమ్ భవనాలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి లబ్దిదారులకు వెంటనే అందించాలని లబ్దిదారులు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ కలిసి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులు కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జూన్ 4వ తేదీ వరకు ఎలక్షన్ కోడ్ ఉన్నదని తెలిపారు. ఆ తర్వాత రిపేర్ చేసి డబుల్ బెడ్ రూమ్లను అందిస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, చేకూరి సుధాకర్, కొత్త సత్యం, బరిగేశంకర్ ,శ్రీనివాస్, శివకుమార్ ,అజార్ ,ప్రవీణ్, సామల శ్రీనివాస్, మల్లేష్ , లబ్దిదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 24 . 2024 | www.navatelangana.com

మంత్రి ,ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం నుంచి ప్రారంభం కానున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు శనివారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ గుండగొని రామ చంద్రు గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలసి రావాలని ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య,ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, బొల్లేపల్లి సీతయ్య, పట్వారి అంజయ్య,మెంట నాగేష్, మూల నర్సింహ, టి.రాజు పాల్గొన్నారు.

ఇంటి నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలి


నవతెలంగాణ-భువనగిరి




భువనగిరిపట్టణం, మండలంలో నిరుపేదలకు ఇంటి నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ ఆధ్వర్యంలో ప్రజలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, మండల కౌన్సిల్ సభ్యులు కోట శంకర్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, సివిల్ సప్లై హమాలీ సంఘం నాయకులు చొప్పరి సత్తయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఫైనల్

- నల్లగొండ నుండి కంచర్ల కృష్ణారెడ్డి
- భువనగిరి నుంచి క్యామ మల్లేష్


కృష్ణారెడ్డి


క్యామ మల్లేష్

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్గొండ, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ కన్ఫామ్ చేశారు. నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచిక్యామ మల్లేష్ పేర్లను శనివారం ఖరారు చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గులాబీ బాస్ కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే పదికి పైగా స్థానాల్లో అభ్యర్థులను ఫైనల్ చేశారు. తాజాగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి అభ్యర్థులను కూడా ఖరారు చేశారు. నల్గొండ ఎంపీ అభ్యర్థిక కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి అభ్యర్థిగా మల్లేష్ పేర్లను కేసీఆర్ డిసైడ్ చేసినట్లు పార్టీ వర్గాల నుంచి సమాచారం. కంచర్ల కృష్ణారెడ్డి నల్గొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సోదరుడు.ఆయన మునుగోడు ఉప ఎన్నికల సమయంలోనూ పార్టీ టికెట్ ను ఆశించారు. ఉమ్మడి జిల్లాలో ఆయనకు విస్తృతంగా పరిచయాలు ఉన్నాయి. పార్టీ శ్రేణులతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన పేరును కేసీఆర్ ఫైనల్ చేసినట్లు సమాచారం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సైతం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారినే అభ్యర్థులుగా ప్రకటించాయి. నల్లగొండ నుండి కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి, నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బరిలో ఉన్నారు. భువనగిరి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాము కూడా బీసీ అభ్యర్థినే బరిలోకి దించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, బూడిద భిక్షమయ్య గౌడ్, క్యామ మల్లేష్ తదితరులు టికెట్ కోసం పోటీ పడగా.. మల్లేష్ పేరునే కేసీఆర్ ఫైనల్ చేశారు. భిక్షమయ్య గౌడ్ గతంలో ఆలేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు విస్తృత సంబంధాలు ఉన్నాయి.

బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి..

కంచర్ల కృష్ణారెడ్డి బయోడేటా...

పేరు	: కంచర్ల కృష్ణారెడ్డి
తండ్రి పేరు	: కంచర్ల మల్లారెడ్డి
గ్రామం	: ఉరుమడ్ల
మండలం	: చిట్యాల,
విద్యార్హతలు	: MA..LLB
వృత్తి	: అడ్వకేట్(1995....2006)
విద్యాభ్యాసం	: ఉన్నత పాఠశాల విద్య.. స్వగ్రామం ఉరుమడ్ల
ఇంటర్	: నల్గొండ గవర్నమెంట్ కాళేజీ
డిగ్రీ	: హైదరాబాద్ సిటీ కాలేజ్
పీజీ	: ఉస్మానియా
రాజకీయం	: బీఆర్ఎస్ పార్టీలో చేరిక అనంతరం.. హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, మునుగోడు నల్గొండ...నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తించారు

సేవా కార్యక్రమాలు : పేద వర్గాల వారి ఆడపిల్లల వివాహ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం, వికలాంగులకు, పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం

మామూళ్ల మత్తులో రెవెన్యూ కార్యాలయం

- సమయపాలన పాటించని అధికారులు
- 12 గంటలు దాటినా ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండల రెవెన్యూ కార్యాలయంలో ఏపని కావాలన్న చేతి వాటం తప్పడం లేదు.ఇటీవల మరీ మామూళ్ల ప్రభావం తీవ్ర స్థాయికి చేరింది. ఎంతటి వారినైనా వసూళ్ల చేయకుండా వదిలే ప్రసక్తే లేదని విమర్శలోస్తున్నాయి. కుల ఆదాయ మరి ఇతర సర్టిఫికెట్ల కోసం వచ్చినవారు భూమి రిజిస్ట్రేషన్లు ఇతరపరులకు వచ్చిన వారికి జరిగే ప్రసక్తి లేదు. ఏ చిన్నపారికైనా ఒక రేటు నిర్ణయించి వసూలు చేయనిది పని జరగడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఈ వసూళ్ల చేసే పాత్ర పోషిస్తున్నారు. సీసీకెమెరాలు ఉన్నప్పటికీ కెమెరా బంద్ చేసి చేతివాటానికి పాల్పడుతున్నాడన్న విమర్శలు వినవస్తున్నాయి. వ్యవసాయ భూములు ధరణిలో ఆన్లైన్ చేసుకున్నప్పటికీ అధికారులు ఏదో ఒకసాకు చెప్పి జాప్యం చేస్తున్నారు.ఇటీవల నూతనకల్‌కు చెందిన ఒక రైతు ఆత్మకూరు మండల శివారులో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు రూ.5వేలు మోసం చేశాడన్న ఆరోపణలు వస్తున్నాయి. ఒక వ్యక్తి కర్ణాటకలో ఆధార్ కార్డు నమోదు కాగా రూ.5వేలు తీసుకొని అతనికి కులధృవీకరణపత్రం అందజేసినట్లు తెలిసింది. ప్రతిరోజు కార్యాలయంలో వేలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఇక కింది స్థాయి సిబ్బంది ఉదయం 11 గంటల నుండి కార్యాలయంలో ఉన్నతస్థాయి అధికారులకు వంటలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.రెవెన్యూ కార్యాలయం వంటగదిగా మారింది.

సమయపాలన పాటిస్తున్నాం తహసీల్దార్ వినోద్‌కుమార్

ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫీసులోనే ఉంటున్నాం. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున కొంతమంది సిబ్బందిని 8 గంటల నుండి 10 గంటల వరకు డ్యూటీలు వేశాం. మిగతా సమయమంలో ఆఫీస్‌లోనే ఉంటున్నారు.

బీఆర్ఎస్ ,బీజేపీలను ఓడించండి

- విలేకరుల సమావేశంలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏ పాల్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేఏపాల్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ జిల్లా అభివృద్ధి పై బిఆరెస్, కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెపుతున్నారని విమర్శించారు. అధికార దాహంతో బీజేపీ నేతలు డబ్బా కొట్టుకున్నారని అన్నారు.తెలంగాణలో బీజేపీ భూస్థాపితం ఖాయమని తెలిపారు. తెలంగాణలో శాంతి సభకు పర్మిషన్ ఇవ్వకపోతే కెసిఆర్ ను చిత్తు గా ఓడించా అని తెలిపారు. నన్ను చంపించడానికి కేసీఆర్ నాపై మూడు కేసులు వేశాడని అన్నారు. మెగా కృష్ణారెడ్డి నన్ను చంపగలిగాడా అని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ గురువు చంద్ర బాబు నాకు చెప్తే తెలంగాణాలో కాంగ్రెస్ ఎంపీలు గెలిపిస్తా అన్నారు. ఏపీలో డ్రగ్ మాఫియా ను ప్రోత్సహిస్తున్న వారి పై ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు.కవిత జైలుకు వెళుతుందని ముందే చెప్పానని పేర్కొన్నారు. వెయ్యి కోట్లకు రేవంత్ రెడ్డి మెగా కృష్ణారెడ్డి కి అమ్ముడు పోయాడన్నారు.నల్గొండ నుండి లోక్ సభ కు ప్రజా శాంతి పార్టీ పోటీలో ఉంటుందన్నారు.

బార్ అసోసియేషన్ నూతన భవనం ప్రారంభం

- ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేయాలి. జస్టిస్ కే శరత్

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా కోర్టు ఆవరణలో శనివారం నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్, ప్రత్యేకంగా నిర్మితమైన మహిళా బార్ అసోసియేషన్ భవనం,దీవిస్ లాబోరేటరీస్ వారు ఏర్పాటు చేసినమంచినీటి సదుపాయాన్ని శుక్రవారం రాత్రి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు జస్టిస్ కే.శరత్ , జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ చేస్తున్న కృషిని అభినందించి ప్రజలకు సత్వర న్యాయ పరిష్కారం అందడంలో ముఖ్య పాత్ర వహించాలని తెలిపారు. భువనగిరి కోర్టు నూతన భవనము నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జస్టిస్ కె సుజనా మాట్లాడుతూ తను భువనగిరిలోనే ప్రాక్టీస్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేకంగా మహిళ బార్ అసోసియేషన్ భవనాన్ని తను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం న్యాయమూర్తులను పుష్పగుచ్చాలు శాలువాలతో సన్మానించారు. సాధన స్కూల్ విద్యార్థులు ప్రారంభోత్సవం, ముగింపుల గీతాలాపనలు చేశారు. భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సి. హెచ్. రాజశేఖర్ రెడ్డిలు న్యాయవాదుల సంక్షేమనికి పాటు పడుతున్నట్లు, జిల్లాలో మౌలిక సదుపాయాలు ఇంకా కల్పించటానికి సహకారం అందచేయాలని తెలిపారు. కేశవరెడ్డి, యం. ఎ.రఫీ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.ఈ కార్యాక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి . కవిత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, చౌటుప్పల్ న్యాయమూర్తి మహతి, ఆలేరు న్యాయమూర్తి సుమలత, పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-చండూరు

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామిబ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అర్చకుల, వేదమంత్రాల మధ్యఅంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డి హాజరై పట్టు వస్త్రాలు,తలంబ్రాలుస్వామివారికి సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జయరామయ్య, దేవస్థాన కమిటీ చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, పల్లె వెంకన్న, కోరిమి ఓంకారం, కోడిగిరి బాబు, అనంతుల చంద్రశేఖర్ గౌడ్, సాపిడి రాములు, కడారి లక్ష్మణ్,ఆలయ అర్చకులు కారువంగ నరసింహ శర్మ, తిరుపతయ్య శర్మ శంకర శర్మ, గిరి ప్రసాద్ శర్మ, హరి ప్రసాద్ శర్మ,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గత శతాబ్దాల చరిత్రకు ఆనవాళ్లు ఆమనగల్లు జాతర

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

గత శతాబ్దాల చరిత్రకు ఆనవాళ్ళు ఆమనగల్లు జాతర అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని ఆమనగల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా వివిధ రకాల క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ 12వ శతాబ్దంలో కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిన పార్వతి రామలింగేశ్వరస్వామి దేవాలయానికి ఘనమైన గత చరిత్ర ఉందన్నారు.జాతరలు మతసామరస్యానికి , ఆనాటి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే జాతరను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ తాళ్ల వెంకటేశ్వర్లు,అశోక్ కుమారి, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య,మాజీ సర్పంచ్ వలంపట్ల ఝాన్సీప్రవీణ్, మాజీ ఎంపీటీసీ వల్లంపట్ల అబ్రహం, తమ్ముడబోయిన అర్జున్, పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి,బీరువోలుసతీష్‌రెడ్డి, సందీప్, మాలి కాంతారెడ్డి, కృష్ణయ్య పుట్టల కృపయ్య, అజయ్ ,నగేష్ వెంకటరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణహత్య

నవతెలంగాణ-చింతపల్లి



వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన శుక్రవారం రాత్రి చింతపల్లి మండలంలోని వెంకటంపేట తీదేడు గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వెంకటం పేటతీదేడు గ్రామానికి చెందిన రాజు ప్రతినిత్యం మద్యానికి బానిసై ఇరుగుపొరుగు వారితో గొడవ పడుతుండే వాడు.ఈక్రమంలో శుక్రవారం రాత్రి షేర్ బండ దగ్గర తన బామ్మర్ది సంపంగి ఎల్లయ్య అతని కొడుకు కోటేశ్‌తో గొడవపడడంతో పాటు కోటేశ్‌ను కొట్టాడు.దీంతో కోటేష్ మెడకు తీవ్రమైన గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న ఎల్లయ్య కొత్తగా నిర్మిస్తున్న పశువుల దవాఖాన సమీపంలో మాట్లాడుతున్న రాజును కర్రతో కొట్టడంతో కింద పడిపోయాడు.అంతటితో ఆగకుండా అతని కాళ్ళ మీద బండరాయి వేయడంతో తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు.రాత్రయినా రాజు ఇంటికి రాకపోవడంతో భార్య దేవి, కూతురు తిరుపతమ్మ ,ఇద్దరు కుమారులు శివ, చరణ్ వెతికినా ఆచూకీ లభించలేదు.శనివారం ఉదయం పూట పశువుల దవాఖాన దగ్గర రాజు మృతి చెంది ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలాన్ని దేవరకొండ డీఎస్పీ, నాంపల్లిసీఐ, చింతపల్లి ఎస్సై వారి సిబ్బందితో కలిసి పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ దాడులను ఖండించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి

నవతెలంగాణ-మోత్కూర్



దేశంలో ప్రతిపక్షలే లక్ష్యంగా బీజేపీ చేస్తున్న దాడులను, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, అన్ని ప్రతిపక్ష పార్టీలు ముక్త కంఠంతో ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పట్టణకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకులతో కలసి మాట్లాడుతూ.పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, ప్రజాతంత్ర హక్కులను కాలరాసే విధంగా, ప్రతిపక్షాలను బలహీన పరిచెందుకే, కేంద్ర దర్యాప్తు సంస్థలను మోడీ ప్రయోగిస్తున్నాడని విమర్శించారు. బీజేపీ యేతర రాష్ట్రాల్లో మాత్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ, ప్రతిపక్ష పార్టీల నాయకులను భయబ్రాంతులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తో పాటు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లను అరెస్ట్ చేసిందని, మరో పక్క, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు ఆకౌంట్లను సీజ్ చేసి, ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను దెబ్బతీయాలని చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మెతుకు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై ప్రశ్నిస్తే బదిలీ



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

అవకతవకపై ప్రశ్నిస్తే బదిలీ చేశారని రూట్ సూపర్వైజర్ కానుగు రాజీవ్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం వంగపల్లి మదర్‌డైరీ మిల్క్ చిల్లింగ్ సెంటర్, కానుగు రాజీవ్ గౌడ్ మాట్లాడుతూ నల్లగొండ రంగారెడ్డి మదర్ డైరీ వంగపల్లి చిల్లింగ్ సెంటర్లో గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాను అన్నారు.చిల్లింగ్ సెంటర్ మేనేజర్ సత్యనారాయణతో చిల్లింగ్ సెంటర్లో జరుగుతున్న అవకతవకపై ప్రశ్నించానని, వంగపల్లి పరిధిలో 23 గ్రామాల నుండి పాలు తీసుకొస్తాము. ప్రతి సొసైటీ కి ఐదు పాయింట్లు చొప్పున ఫ్యాట్ కట్ చేసి సొసైటీలకు ఎందుకు తక్కువగా వేస్తున్నావు అని మేనేజర్ ని ప్రశ్నించనని, ఆ మేనేజరు దూషణలు చేసి నా ఇష్టం ఉన్నట్లు చేస్తా నీకు నచ్చిన దగ్గర చెప్పుకో అని బెదిరించారని తెలిపారు. ప్రతి సొసైటీకి ఐదు పాయింట్ల ఫ్యాట్ కట్ చేసి, మహబూబ్ పేట సెంటర్కు రోజు పది పాయింట్లు ఫ్యాట్ కలపడం జరుగుతుందని అన్నారు. స్థానిక డైరెక్టర్ కందాల అలివేలు భర్త రంగారెడ్డి తో కలిసి మేనేజర్ నన్ను బదిలీ చేశారని అన్నారు.

నార్మల్‌డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రయివేట్ ఆస్పత్రుల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ
- అనుమతి లేని ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎక్సరే మూసివేత
- రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆస్పత్రి రెండు రోజుల గడువు

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీ డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని లేనిపక్షంలో ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ కోటాచలం హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రయివేట్ ఆస్పత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆస్పత్రికి రెండు రోజుల గడువు ఇచ్చినారు. ఆస్పత్రిలోని అనుమతి లేని ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎక్స్‌రే ల్యాబ్ లను సీజ్ చేశారు.ఆస్పత్రిలో అర్హత లేని సిబ్బందిని ఏర్పాటు చేశారని,వెంటనే అందర్ని తొలగించాలని ఆదేశించారు.ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ప్రతి ల్యాబ్‌కు సంబంధించి క్వాలిఫైడ్ టెక్నీషియన్లు ఉండాలని సూచించారు.ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాలలో ఫార్మసిస్టును ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా సిజేరియన్ శాతం ఎక్కువగా ఉన్న 11 ప్రయివేట్ ఆస్పత్రులకు నోటీసులు జారీ చేశామన్నారు.రెన్యువల్ కోసం అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగానని కానీ రెన్యువల్ చేయడం లేదని తెలిపారు. ఈ తనిఖీలలో డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, ఎస్ఓ వీరయ్య, వెంకటరమణ, డెమో అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



- లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ యాపాల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

18 ఏండ్లు దాటిన వ్యక్తులు తరచూ రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలవాలని లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ యాపాల కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో మేఘ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. దానం చేసిన ఈ రక్తం ప్రమాద స్థితిలో ఉన్నవారి ప్రాణాలు కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇంద్రసెనారెడ్డి, గాలయ్య, తాటికొండ సూర్య నారాయణ, బోగోజు గోవర్ధన చారి, భాస్కర్ రావు, గుత్తా నరసింహారెడ్డి, కొంపల్లి విజయనందం, ఎస్సై మల్లయ్య, ఏఎస్ఐ సుందరాం, క్లబ్ సభ్యులు అనంత రెడ్డి, కొప్పుల యాదగిరి రెడ్డి, స్థానిక వైద్యులు పాల్గొన్నారు.

పరీక్షలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని పదవతరగతి పరీక్షా కేంద్రాలైన బాలికలు ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లిటిల్ ఫ్లవర్ స్కూల్ కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్ శనివారం ఆకస్మికంగా తనఖీచేశారు. తరగతి గదుల ఏర్పాటు, ప్రశ్నాపత్రాల అకౌంట్, పరీక్షాకేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండి మాస్‌కాపీయింగ్ జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు12 పరీక్షాకేంద్రాలలో 2863 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 11 మంది గైహాజరయ్యారు.ఆయన వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ఉన్నారు.

వెల్లంకి వాసి అశోక్‌కు డాక్టరేట్



రామన్నపేట:మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల(నకిరేకంటి) అశోక్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. వికలాంగుడైన అశోక్ ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతి శాస్త్రం పొలిటికల్ పార్టిసిపేషన్ పర్సన్స్ విత్ డిజబులిటీ ఏ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్(రాజకీయాల్లో వికలాంగుల భాగస్వామ్యం అధ్యయనం) అనే అంశంపై ఓయూ రాజనీతి శాస్త్రం విశ్రాంత ప్రొఫెసర్ జాడి ముసలయ్య(హెచ్ఓడీ) పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసి, రాజకీయ హక్కుల కోసం అనే అంశంతో తన పరిశోధన గ్రంథాన్ని విజయవంతంగా సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో అశోక్ మాట్లాడుతూ ఈ పరిశోధన దేశ, రాష్ట్ర రాజకీయాల్లో దివ్యాంగులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో రాజకీయ ప్రాధాన్యత లేనందున వారికి చట్టసభల్లో కచ్చితమైన అవకాశాలు కల్పించాలన్నారు. ఉన్నత విద్యకోసం ఆర్థికంగా, మాటపూర్వకంగా, వివిధ రకాల సహాయ సహకారాలు వెల్లంకి గ్రామం మాజీ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, కూరెళ్ల నరసింహాచారి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, నాయకులు రావిటి మల్లికార్జున్, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, తూడి మురళీధర్, తాళ్లపల్లి మధుసూదన్ రెడ్డి, మదూరి ప్రభాకర్ రావు, స్నేహితులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహారం పట్ల అవగాహన అవసరం



నల్గొండ కలెక్టరేట్ :జాతీయ పోషకాహార పక్షోత్సవల్లో భాగంగా శనివారం భారత ఆహారసంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఉద్యోగులు నల్గొండపట్టణ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ పాఠశాల విద్యార్థులకు సంతులిత ఆహారం, పోషకాహారం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చిరుధాన్యాల ఉత్పత్తులను, నోట్ బుక్స్ ని అందచేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు ప్రసాద్, రఘుపతి, నరేష్, సెక్షన్ ఉద్యోగులు సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆరెఎస్ పార్టీ భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ సీట్లలో ఒకటి ఆర్య వైశ్యులకు కేటాయించాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో కోరారు..ఒక్కో నియోజక వర్గంలో లక్ష ఓట్లు వైశ్యులకు ఉన్నాయని సీటు మాకు కేటాయిస్తే అత్యధిక మెజారిటీ తో గెలిచి కేసీఆర్ కు కానుకగా ఇస్తామని అన్నారు.

ఘనంగా ప్రీతం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

హైదరాబాద్ శనివారం, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బూడిద భాస్కర్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోనాయిల రఘు, బోట్ల నర్సింగరావు, చిలుకు కిష్టయ్య, సుంచు వినోద్ తదితరులు పాల్గొన్నారు. వారు మాత్రమే లబ్ధి పొందడానికి అర్హులని పేర్కొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అరూర్‌కు చెందిన దామెర లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 19,800 రూపాయల చెక్కును శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బండారు నరసింహ రెడ్డి, తుమ్మల శ్రీనివాస్, పోలేపాక చంద్రయ్య, కసర బోయిన లింగయ్య, చిలుకమర్రి కనకాచారి, జినుకల మల్లేశం, తుమ్మల సంతోష్, అంజయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో మోడీకి తగిన బుద్ధి చెప్పండి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

మతతత్వాన్ని పెంచిపోషిస్తున్న నరేంద్ర మోడీని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో స్వాతంత్ర యోధులు అమరవీరులు భగత్ సింగ్ రాజు గురు సుక్ దేవుల వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చిత్రపటానికి పూలమాలవేసి విప్లవ జోహార్లు తెలిపారు అనంతరం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. మతాన్ని రాజకీయంతో జోడించి మత రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు మత విశ్వాసాలను సున్నిత సంస్కృతిక అంశాలను వాడుకుంటుందని తెలిపారు. 80వ దశకంలో రెండు సీట్లకే పరిమితమైన బీజేపీ నేడు అధికారం చేజిక్కించు కునేంతగా సంఖ్యాబలం పెంచుకోవటంలో ఆర్‌ఎస్‌ఎస్ సంఘ్‌పరివార్ శక్తులు, మోదీ నాయకత్వంలోని బీజేపీ రేపిన మతకలహాలు, పారించిన నెత్తురు అంతా ఇంతా కాదన్నారు. అయోధ్య రథయాత్ర నుంచి గుజరాత్ మారణకాండ దాకా దేశాన్ని మరుభూమిగా మార్చి సమాజంలో రక్తపుటేరులు పారించి అధికారపీఠాన్ని చేజిక్కించుకున్నదన్నారు. గుజరాత్ మారణకాండ శవాలగుట్టలపై 2014లో అధికారం చేజిక్కించుకున్న మోదీ...



ముచ్చటగా మూడో సారి అధికారాన్ని కైవసం చేసుకోవటం కోసం నానా తంటాలు పడుతున్నాడని తెలిపారు. సాధారణ ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజల్లో సెంటిమెంటును రాజేసి, మత ఉద్రిక్తతలను పెంచి మెజారిటీ ఓట్లను కొల్లగొట్టే పనిని ఒక కళగా అభివృద్ధి చేసిన మోదీ ఇప్పుడు సరికొత్త అస్త్రాలను బయటకు తీస్తున్నాడన్నారు. మొదటి దఫా అయోధ్య రామాలయాన్ని, మత విభజనను వాడుకుంటేబీ రెండో దఫాలో సర్జికల్ స్ట్రైక్‌లు, పుల్వామా దాడులను వాడుకొని ఓట్లు దండుకున్నాడని తెలిపారు. ఇప్పుడు తాజా ఎన్నికల కోసం అయోధ్యలో రామాలయం కట్టించాననీ, వారణాసిలో జ్ఞానవాపీ మసీదును కూల్చి ఆలయాన్ని నిర్మిస్తాననీ, మధురలో శ్రీకృష్ణ మందిరం నిర్మిస్తానని చెప్తూ మెజారిటీ ఓట్లను కొల్లగొట్టేందుకు కుట్రలు కుహకాలు పన్ను తున్నాడని విమర్శించారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో జిల్ల కన్వీనర్ కాశాపాక మహేశ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ఫాసిస్టు నరేంద్రమోదీని ఓడించండి,రాజ్యాంగ, ప్రజాస్వామిక విలువలను పరిరక్షించండన్ని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, డిఎస్పి నాయకులు బట్టు రామాచంద్రయ్య ఐఎఫ్‌టి యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ జనార్ధన్ సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య పాస్టర్ సుదర్శన్ నాయక్, అమిత్ పాషా పట్టణ లింగస్వామి అజ్గర్ అలీ సి ఏ ఎఫ్ కన్వీనర్ అక్బర్ అలీ సీనియర్ పాత్రికేయులు మల్లారెడ్డి డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం సత్తయ్య బోయ నరసింహ కావలి యాదయ్య జి బాలకృష్ణ డిటిఎఫ్ సత్తయ్య పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టా అందుకున్న గిరిజనవాసి

నవతెలంగాణ-చివ్వెంల

కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టాను అందుకోవడం గర్వకారణంగా ఉందని ధరావత్ నగేశ్ అన్నారు. మండలపరిధిలోని జయరాంగుడితండా గ్రామ పంచాయతీ ఆవాస గ్రామమైన హలవతండాకు చెందిన ధరావత్ నాగేష్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ నగరంలో ఎస్ఎస్‌యూటీఎంఎస్ యూనివర్సిటీ 2024 సంవత్సరంలో పూర్తిచేసి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఈ పట్టాను అందుకున్నారు.గిరిజన గ్రామంలో పుట్టి బీటెక్ ,ఎంటెక్, పిహెచ్డి చేసి పట్టా అందుకోవడంతో గిరిజన జాతికే అత్యుత్తమ సంతోష్ దగ్గర విషయమని గ్రామస్తులు అతని కొనియాడారు. గిరిజన విద్యార్థులు పట్టుదలతో చదివి అత్యుత్తమ ఉద్యోగాలు, పురస్కారాలు లను గ్రామంలోని తోటి యువత అందుకోవాలని కోరారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పెద్దవూర మండలం నాయనవానికుంట వద్ద శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీకి చెందిన ఇద్దరు యువకులు అఖిల్, కార్తీక్ మృతి చెందారు.విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి శనివారం కమలానెహ్రూ దవాఖానలో ఉన్న వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నందికొండ కాంగ్రెస్ నాయకులు రమావత్ మోహన్‌నాయక్, నాగరాజు,చిన్ని,బాలాజీ,శంకర్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



వెజ్,నాన్ వెజ్‌మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన

నందికొండ మున్సిపాలిటీపరిధిలోని హిల్‌కాలనీలో నిర్మాణంలో ఉన్న వెజ్,నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణపనులను ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పరిశీలించారు.ఆయన వెంట నందికొండ వైస్‌చైర్మెన్ ఆదాసు నాగరాణివిక్రమ్, ఈర్ల రామకృష్ణ, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, వినయ్,ఖాశీం,తేజ,శివ తదితరులు ఉన్నారు.

పంతంగి పెద్దమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.శనివారం మండలపరిధిలోని బుర్కచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పెద్దమ్మ సంతాపసభలో ఆయన మాట్లాడారు.నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో బుర్కచర్ల గ్రామం ప్రముఖపాత్ర పోషించిందన్నారు. ఈ గ్రామంలో పంతంగి సాయిలు నాటి వీర తెలంగాణ రైతాంగ ఆయుధ పోరాటంలో కీలకంగా పనిచేసే దొరలు, భూస్వాములు, జాగిరి దారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఆ తర్వాత సీపీఐ(ఎం) వైపు వచ్చి కడదాకా పేద ప్రజల పక్షాన పని చేశారన్నారు. ఆయన భార్య పంతంగి పెద్దమ్మ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలిగి కడవరకు ఎర్రజెండా నీడలో పయనించారని గుర్తు చేశారు. ఇంటికి వచ్చిన కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమను కనపరిచి వచ్చిన వారికి అన్నం పెట్టి వారి యోగక్షేమాలను తెలుసుకునే వారన్నారు.శత్రువులు అనేక ఇబ్బందులు గురిచేసిన తన భర్త పంతంగి సాయిలుకు అండగా ఉందన్నారు.ఆమె కుమారులు సైతం నేటి వరకు పార్టీ రాజకీయాల్లో పనిచేస్తూ తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగిస్తున్నారని తెలిపారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీతకార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు అబ్బగాని భిక్షం, సీపీఐ(ఎం) గ్రామ నాయకురాలు జెర్రిపోతుల లక్ష్మమ్మ, వాడగల సామ్రాజ్యం, మరియమ్మ, వెంకటమ్మ పుల్లమ్మ, రాములమ్మపంతంగి పెద్దమ్మ కుటుంబ సభ్యులు పంతంగి నర్సయ్య, గోపాల్, లింగమ్మ, పంతంగి రమేష్ పాల్గొన్నారు.



మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ-భువనగిరి

మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య నాగారం అంజయ్యలు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పలువురు మాట్లాడారు. ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే విదంగా ఏప్రిల్ 5 న భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి రోజున భువనగిరి పట్టణంలో నిర్వహించే భీమ్ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 27 బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్‌భవనంలో సమావేశం ఉంటుందని అందరూ తప్పక హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమం లోబట్టు రామచంద్రయ్య నాగరం అంజయ్య బర్రె జహంగీర్ కర్తల శ్రీనివాస్ ఈరపక నర్సింహ ఇటుకల దేవేందర్ దర్గాయి నర్సింగ్ రావు నిలుగొండ శివశంకర్ బాణోత్ భాస్కర్ నాయక్ కర్కాల సుదర్శన్ పడిగల ప్రదీప్ డకురి ప్రకాష్ తొంట సత్యనారాయణ గ్యాస్ చిన్న కుతడి సురేష్ దుబ్బ రామకృష్ణ మైలారం వెంకటేష్ జాలిగం శివ బండారు జగదీశ్వర్ మోలుగు లక్ష్మణ్ సిల్వర్ రమేష్ దిరవత్ రాజేష్ నాయక్ అందే నరేష్. పాల్గొన్నారు.



జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ బీఎస్.లత

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలని ఆదనవు కలెక్టర్ రెవెన్యూ బీఎస్. లత అన్నారు.శనివారం కలెక్టరేట్‌లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటు ఆవశ్యకత వాల్‌పోస్టర్, ఫ్లెక్సీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్‌లలో అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు పటిష్టచర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరం లాగిన్ నందు బ్యాంక్ ట్రాన్సక్షన్ మానిటరింగ్ సెల్‌ను ఎల్‌డీఎం బాపూజీ, జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఆర్డీఏ పీడీ మధుసూదనరాజు, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించాలి

- వైద్యాధికారి డా. జి. రామకృష్ణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్షయవ్యాధి గ్రస్తులను గుర్తించడం ద్వారా మందులు తినిపించడం సరైన కాలం పాటు నిరంతరాయంగా ప్రక్రియ ద్వారా క్షయవ్యాధిని సమాజం నుండి నివారించవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. వైద్యాధికారి డా. జి. రామకృష్ణ అన్నారు. శనివారం ప్రాథమిక క్షయ చికిత్సా యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించారు.మొదటగా క్షయ వ్యాధిని ఈ సమాజం నుండి నిర్మూలించేందుకు ఆరోగ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. 2023 సంఎలో క్షయ వ్యాధి నిర్మూలనలో అంకిత భావంతో పని చేసిన బండారు పద్మ . మాధవ ఎడవల్లి, చెఱుకుపల్లి సరిత ,చౌడంపల్లి కొండవా బి నార్కట్ పల్లి లకు శాలువా, మెమెంటోస్ తోసత్కరించారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగుశ్రీరాములు, క్షయ వ్యాధి చికిత్స సీనియర్ సూపర్ వైజర్ఏ. అజయ్ కుమార్, పర్యవేక్షకులు జి. పద్మ, పల్లెదవాఖాన వైద్యులు లావణ్య డా మమత సిబ్బంది లిల్లి గ్రేస్ (ఫార్మసిస్ట్) ల్యాబెక్నీషియన్స్ శ్రీనయ్య , తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



ఉచితంగా టెంట్‌హౌస్ సామగ్రి అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పినవూర గ్రామానికి చెందిన తేరా వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు తెలంగాణ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్‌రెడ్డి శనివారం గ్రామానికి రూ.2 లక్షల విలువ చేసే టెంట్‌హౌస్ సామగ్రిని రజినీకాంత్ రెడ్డి బాబాయి తుకారాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా అందజేశారు.ఈసందర్భంగా తుకారాంరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా పెండ్లిలు, ఫంక్షన్లు జరువుకునేవారు ఈ సామగ్రిని డబ్బులు చెల్లించకుండా ఉచితంగా వినియోగించు కోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్, పెద్దలు, బుచ్చిరెడ్డి, మెగా శ్యామ్‌రెడ్డి, మిట్టపల్లి కిరణ్‌కుమార్, నడ్డి ఆంజనేయులు, పూరే వెంకన్న, అనుముల కిషన్, కిలారి మురళి కృష్ణయాదవ్,బొడ్డు వెంకట్, కోట అంజి,నడ్డి శ్రీనివాస్, చెన్నారెడ్డి, పెద్దులు, నాగరాజు, హేమాద్రి, లోకేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మనుషులంతా సోదర భావంతో మెలగాలని ఆలేరు ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో శుక్రవారం రాత్రి పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై మాట్లాడారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతనను కొనియాడారు. మనషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు ధర్మం పాటించాలని చెప్పేది ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజరు సీహెచ్.పద్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ సీహెచ్.పద్మ కోరారు.పోషణ పక్షంలో భాగంగా ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ మమతా ఆదేశానుసారం సీతారాంపురం సెక్టార్ పరిధిలో పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు మనం తీసుకునే రోజు వారి ఆహారంలో సరైన పోషకాలు లేకపోవడం పిల్లలు స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో చిరుధాన్యాలతో వండిన ఆహారం తప్పక తీసుకోవాలని కోరారు.ప్రధానంగా కొర్రలు, సజ్జలు, రాగులు, సామలు, అరికెలు, ఆకుకూరలు, మునగాకు, కరివేపాకు, పాలకూర, తోటకూర, ఆకుకూరలు ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు.అయోడిన్ ఉప్పును తప్పకుండా వాడాలని కోరారు.ఆహారాల అవశ్యకతను వివరిస్తూ పోషకాలతో కూడిన ఆహార వంటకాలను తయారు చేసి ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్‌షాహిన్, మెహరాజ్ షబానా, విజయ,చంద్రకళ, నాగమణి, మీనాక్షి, గౌసియా, ఆయాలు రాధాబాయ్, జగదీశ్వరి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.





పోషణ పక్వాడ కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని అరెగుడేం గ్రామం లో పోషణ పక్వాడ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ పారిజాత మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత, మహిళలు రక్తహీనత లేకుండా మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి అని, చిరుధాన్యాల ప్రాముఖ్యత, గర్భ వతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగింది.ఈ కార్యక్రమం లో హీడ్ మాస్టర్ కే ఉదయ, అంగన్వాడీ సూపర్వైజర్ పారిజాత,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

కేజ్రీవాల్ అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఢిల్లీ ముఖ్యమంత్రి క్రేజీవాల్‌ను అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికమని ఆప్ జిల్లా అధికార ప్రతినిధి దుంపల మురళీధర్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.2021 22 ఎక్సైజ్ పాలసీని రూపొందించి అమలు చేయడంలో ఢిల్లీ ప్రభుత్వం అవినీతి మనీ లాండరింగ్ పాల్పడిందని ఆరోపణల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. దేశంలోని ఒక ముఖ్యమంత్రిని కోర్టులో చార్జ్ షీట్ కూడా సమర్పించకుండా అరెస్ట్ చేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దుంపల పారిజాత, చల్లా సాలయ్య, వై.సోమలక్ష్మి, వై.యాకూబ్‌రెడ్డి,బెజ్జంగి నర్సింహాచారి, సావిత్రమ్మ, గంటా సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి శుద్ధికేంద్రం పరిశీలన

నవతెలంగాణ సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని హిమంపేటలోని తాగు నీటి శుద్ధికేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు.తాగునీటి సరఫరా జరుగుతున్న తీరును ఏఈ జనార్దన్‌ను అడిగి తెలుసుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని చందుపట్ల, చిల్పకుంట్ల, ఇమాంపేట ద్వారా సరఫరా అవుతున్న త్రాగు నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నందు గ్రిడ్ డీఈ రాజేందర్ అందుబాటులో లేకపోవడం తో కలెక్టర్ అగ్రహం తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు తాగు నీటి సమస్యల నివారణ కొరకు కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లాలో తాగు నీటి సమస్య ల నివారణ కొరకు ప్రతి మండలం, మున్సిపాల్టీకి ఒక్కటి చొప్పున జిల్లా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఈ కమిటీలు ఆయా గ్రామాలలో పర్యటించి తాగునీటి తీవ్రతను గుర్తించి ఎప్పటికప్పుడు నివేదికలు అందిస్తారని తెలిపారు. సంబంధిత కమిటీ సభ్యులతో ఆర్డీఓలు వారంలో రెండు సార్లు సమీక్షాసమావేశం నిర్వహించాలని తెలిపారు. ప్రతి గురువారం జిల్లా స్థాయిలో సమావేశం ఉంటుందని తెలిపారు. పాలేరు నుండి చందుపట్ల, చిల్పకుంట్ల ద్వారా తాగునీటి సరఫరా మున్సిపాల్టీలకు, మండలాలకు సరఫరా సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఏఈ జనార్దన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రూ.50వేల నగదు పట్టివేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలోని వెలిశాల గ్రామంలో ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్ వద్ద తొండ గ్రామానికి చెందిన భాష్పాల సోమనరసయ్య వద్ద రూ.50,200 పట్టుకుని సీజ్ చేసామని తిరుమలగిరి మండల ఎస్సై కే.సత్య నారాయణగౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

